విద్యుత్ పొదుపు చేయాలంటూ అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-రంపచోడవరం : ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో విద్యుత్తు పొదుపు చేసి, భావితరాల వారికి వెలుగునిచ్చే విధంగా ఆదా చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం పిఓ కార్యాలయం నుండి విద్యుత్ పొదుపు వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఏడు మండలాలకు సంబంధించిన ఏపీ ఈపీడీసీఎల్ ఇంజనీర్లు, లైన్ మాన్, ఇతర సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రంపచోడవరం పిఓ మాట్లాడుతూ ఏజెన్సీలో ఈనెల 14వ తారీకు నుండి ఈనెల 20 వరకు కరెంటు పొదుపు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఇంట్లో కరెంట్ ఆదా చేసుకొనే బాధ్యత అందరి వినియోగ దారులపై ఉందని అదేవిధంగా కరెంట్ ఆదా చేసుకున్న ఎడల కరెంటు బిల్లులు కూడా తక్కువ వస్తాయని ఆయన అన్నారు. అంబేద్కర్ సెంటర్ వరకు వెళ్లి మానవ హారం నిర్వహించి కరెంటు పొదుపు గురించి నినాదాలతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఏపి ఈపీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు. సోమవారం యధావిధిగా గ్రీవెన్స్ 16వ తారీకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. కొన్ని వారాలు ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల కోడ్ ఉన్నందువలన ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు చేయడం జరిగిందని అదేవిధంగా శాసనమండలి ఎన్నికల కోడ్ ముగిసినందున స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశపు హాల్లో యధావిధిగా సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (గ్రీవెన్స్) నిర్వహించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు.

అదుపుతప్పి ఇషర్ వ్యాన్ బోల్తా : ఒకరు మృతి

విశాలాంధ్ర-చింతూరు : రాజమండ్రి నుండి చత్తీష్‌ఘడ్ రాష్ట్రం కుంట గ్రామానికి వెళుతున్న ఐషర్ వ్యాను ఎపి39 యుజి 5337 అనే నెంబర్ గల వాహనం(పండ్లతో) వెళుతుండగా చింతూరు మండలంలోని వీరాపురం గ్రామం వద్ద అదుపుతప్పి శనివారం తెల్లవారుజామున పల్టీ కొట్టినది. ఈప్రమాదంలో రాజానగరం మండలం శ్రీరామపురం గ్రామస్తులు కామిశెట్టి చంద్రావు(75) మృతిచెందాడు. మృతుని భార్య లక్ష్మికి, డ్రైవర్ శ్రీరామ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. చింతూరు ప్రభుత్వ ఆస్పత్రిలో పొందుతున్నారు. చింతూరు ఎస్ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించుతున్నారు.

సీపీఐ పార్టీని బలోపేతం చేయండి : డివిజన్ నాయకులు గుజ్జా మోహన్‌రావు

విశాలాంధ్ర-చింతూరు : సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ డివిజన్ నాయకులు గుజ్జా మోహన్ రావు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. చింతూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కరణం చిన్నరామయ్య అధ్యక్షతన గ్రామ శాఖ సమావేశంను శనివారం నిర్వహించారు. చింతూరు మండలంలోని కొత్తపల్లి పంచాయతీలోని నెలకోట, వేములరాయి, సుకుమామిడి, గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చురుకుగా చేపట్టాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ కార్యదర్శి యస్ కే రంజాన్ మాట్లాడుతూ రానున్న పంచాయతీ ఎన్నికలలో సిపిఐ పార్టీని బలోపేతం చేసి అభ్యర్థులను గెలిపించ డానికి ప్రతి కార్యకర్త సైనికుల వలె పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల కన్వీనర్ తుర్రం మురళి, కొత్తపల్లి గ్రామ శాఖ నాయకులు రంగయ్య, కరణం బొజ్జి, కుమార్, మాజీ సర్పంచ్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా ముఠా అరెస్ట్

విశాలాంధ్ర-మోతుగూడెం : శనివారం రాత్రి 8 గంటల సమయంలో మోతుగూడెం ఎస్సై శివ నారాయణకు వచ్చిన సమాచారం మేరకు మోతుగూడెం పోలీస్‌స్టేషన్ ఎదురుగా గల పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహననాలను తనిఖీ నిర్వహించగా డొంకరాయి వైపు నుండి చింతూరు వైపునకుపోవు హెూండా వాహనంను ఆపగా వాహనము నుండి ఇద్దరు వ్యక్తులు దిగి పారిపోవుతుండగా, ఎస్ఐ తన సిబ్బంది సహాయంతో ఆ వ్యక్తులను పట్టుకున్నారు. ఈ గంజాయిని ఒడిషా నుండి కృష్ణా జిల్లాకు అక్రమంగా తరలిస్తున్నట్లు దర్యాప్తులో కనుగొన్నామన్నారు. దొరికిన ఆ ఇద్దరు వ్యక్తుల వద్ద 5 కేజీల గంజాయి దొరికిందని, దాని విలువ సుమారు 25,000 రూపాయిలు ఉంటుందని తెలియజేశారు. దొరికిన వ్యక్తులలో ఇద్దరు షేక్ సిరాజ్ మచిలీపట్నం కృష్ణాజిల్లా చెందినవారు కాగా మరొకరు కిలో బుద్దు చిత్రకొండ కేలిమల ఒడిషకు చెందినవారుగా గుర్తించామన్నారు. ఈ తనిఖీలలో ఎస్సై కె.శివనారాయణ, ఏఎస్ఐ రాజేశ్వరరావు, హెచ్.సి.పురుషోత్తం, పి.సి.ఎస్.సుబ్బారావురావు, సన్యాసిరావు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా సాగునీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-డుంబ్రిగుడ : మండలంలోని గుంటగన్నెల పంచాయితీ సాగునీటి సంఘం ఎన్నికలు సజావుగా జరిగింది. పంచాయతీరాజ్ శాఖ అధికారి అజయ్ కుమార్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. సాగునీటి పరిధి గ్రామాల గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంఘ ఎన్నికలను కూటమి నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరిని సమన్యాయం చేసుకొని సాగునీటి సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం అధ్యక్షుడిగా వంతల గురు, ఉపాధ్యక్షుడిగా గొల్లూరి హరితో పాటు మరో పదిమందిని డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, టిఎన్‌టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, కూటమి నాయకులు విశ్వనాథం, కామేష్, చినగెన్ను తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ నిరసన

విశాలాంధ్ర-పాడేరు : వైద్య ఆరోగ్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ పాడేరు ఐటిడిఏలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య గిరిజన మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు జి.భూలోకమ్మ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నల్ల రిబ్బన్లు ధరించి నిరాశన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్లూరి జిల్లా మారేడుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న లంకొండ ప్రభావతి వైద్య మహిళా పై బుధవారం రాత్రి ఓ వ్యక్తి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆమెకు మద్దతుగా ఈ నిరాశ కార్యక్రమం చేయడం జరిగిందని, ఆ వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆసుపత్రిలో మహిళా సిబ్బందికి రక్షణ లేకుండా పోయిందని వైద్య సిబ్బందికి రక్షణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని ఆమె అన్నారు.దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడుతున్న వైద్య సిబ్బందికి ఇటువంటి దాడులు జరగడం చాలా బాధాకరమని ఇటువంటి దాడులు జరగకుండా రక్షణ కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలోదాసమ్మ, సరోజిని, కృష్ణవేణి, కాసులమ్మ, బేబీ రాణి, మంగమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలని ధర్నా

విశాలాంధ్ర-కూనవరం : పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా తమ కూలీ రేట్లు పెంచాలంటూ కొండ్రాజుపేట గ్రామం లో కూలీలు ధర్నా చేశారు రోజు కూలి కనీసం 600 రూపాయలు అయినా ఇవ్వాలంటూ కూలీలు డిమాండ్ చేశారు. రోజు రోజుకి నిత్యావసర వస్తువుల ధరలు ఒకవైపు కరెంటు చార్జీలు పెరుగుతుంటే తమ కూలి మాత్రం పెరగటం లేదని దీంతో కుటుంబ పోషణ పిల్లల చదువులు భారం అయిపోతుందని కూలీలు వాపోయారు. రైతులు తమ న్యాయమైన డిమాండ్ ని అంగీకరించి కూలి రేట్లు తక్షణమే పెంచాలని లేకుంటే పనిలోకి రామంటూ డిమాండ్ చేశారు.

అసాంఘిక కార్యక్రమాలు, గంజాయి రవాణాలపై నిరంతరం నిఘా

అన్నవరం పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు తనిఖీలు చేస్తున్న డీఎస్పీ షహబాజ్ అహమ్మద్

విశాలాంధ్ర-చింతపల్లి : అసాంఘిక కార్యక్రమాలు, జూద క్రీడలు, గంజాయి అక్రమ రవాణాల పై నిరంతరం నిఘా పెట్టాలని చింతపల్లి డీఎస్పీ షహబాజ్ అహమ్మద్ అన్నారు. సంవత్సరాంతపు తనిఖీలలో భాగంగా అన్నవరం పోలీస్ స్టేషన్‌ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ భద్రత, క్రైమ్ రికార్డులు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీసులు సమాచార వ్యవస్థను పూర్తిగా మెరుగుపరుచుకోవాలన్నారు. గంజాయి రవాణాను పూర్తిస్థాయిలో కట్టడి చేసేందుకు కృషి చేయాలన్నారు. మావోయిస్టుల కార్యకలాపాలపై దృష్టి సారించాలని, అనుమానితులను అదుపులోకి తీసుకునే ప్రశ్నించాలని, జూద క్రీడలు, రేస్ డ్రైవింగ్ లను నియంత్రించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సీఐ వినోద్ బాబు, అన్నవరం ఎస్సై వీరబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నీటి ఎన్నికలో రెండు అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులు టీడీపీకే

రైతు ఆర్థిక అభివృద్ధి కోరే నాయకుడు చంద్రబాబే
రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : హుకుంపేట మండలంలో రైతు సంస్థ నీటి వినియోగదారుల ఎన్నికలో కొట్నాపల్లి పంచాయతీ పెద్దగరువు అధ్యక్షులుగా కీల్లో కృష్ణ, ఉపాధ్యక్షులుగా కొర్ర దామోదర్ నాలుగురు సభ్యులు ఏకగ్రీవంగా టీడీపీ కైవసం చేసుకుంది అలాగే అడ్డుమండ అధ్యక్షులుగా మజ్జి కైలాష్‌రావు ఉపాధ్యక్షులుగా ఒలేసు బొంజుబాబు నాలుగురు సభ్యులను తెలుగుదేశం ఏకగ్రీవంగా ఎన్నుకోన్న అభ్యర్థులను రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్ పాల్గొని పూలమాల వేసి సన్మానించిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేసే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడెనని వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం కనీసం పట్టించుకున్న పరిస్థితి లేదని రైతు సంస్థ నీటి సంఘం ఎన్నికలు పెట్టి రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం, గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అడ్డుమాండ ఎంపీటీసీ శెట్టి మహేష్, కొట్నాపల్లి ఎంపీటీసీ సాంబే బాలకృష్ణ కొట్నాపల్లి మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, రాపా మాజీ సర్పంచ్ శతక బొంజుబాబు, కుమాడ మాజీ సర్పంచ్ కూడా వెంకటరావు, బ్యాంకు కోపరేటివ్ డైరెక్టర్ టమికె నూకరాజు, శోభా ధర్మ, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్ల అచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, మురళి, టీడీపీ యువ నాయకులు కామేష్, లక్ష్మణ్, రాజు, స్వామి, టీడీపీ మహిళల ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి ఆరాధికులు ఆదివాసి పూజరులకు గౌరవ వేతనం చెల్లించాలి

విశాలాంధ్ర-ఎటపాక : శనివారం ఎటపాక మండలం పాత కొండేపల్లి గ్రామంలో ఆది సంక్షేమ పరిషత్ 3898/90, కోయ (గోండి) ధర్మ ప్రచార సమితి మరియు ఆదివాసి తలపత్తుల సంఘం ఆధ్వర్యంలో కోయ పూర్భం 4వ సదస్సును ఘనంగా నిర్వహించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి కూర నాగేశ్వరరావు, చతిస్ఘడ్ రాష్ట్రం నుంచి కోయ సమాజ్ అధ్యక్షులు సోయం భీమ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసులు భూమి, నీరు, గాలి ,నిప్పు, చెట్లను పూజించే ప్రకృతి ఆరాధికులకు వారి యొక్క గ్రామ పెద్దలు, పూజరులకు, ఆదివాసి తలపతులకు మిగతా మత పెద్దలకు అనగా హిందువులు, ముస్లింలు క్రైస్తవులు, జైనులకు వర్తింపచేస్తున్నటువంటి గౌరవ వేతనాలు ఆంధ్రప్రదేశ్‌లోని 8 ఐటిడిలకు అన్ని తెగలకు చెందిన పూజరులు, ఏపారులకు వర్తింపచేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అన్ని ఐటీడీలలో పరిధిలోని ఆదివాసీ నిరుద్యోగులకు ఉద్యోగ ,ఉపాధి రంగాలలో రక్షణకు ఆదివాసులకు ఉద్యోగ భద్రత కోసం ప్రత్యేకమైన "ఆదివాసి ఉద్యోగ నియామక చట్టాన్ని' టీఏసీ తీర్మానంతో రాష్ట్ర గవర్నర్ ఆమోదంతో తయారుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీలో అన్ని ప్రాంతాలలో ఆదివాసి ప్రజలకు వ్యవసాయ రంగానికి నీటి సదుపాయాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కల్పించి ఆదివాసి రైతంగాని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు . అలానే ఏజెన్సీ ప్రాంతంలో తాటి చెట్లు కోసే కల్లు గీత కార్మికులకు ఆదివాసీ సొసైటీని ఏర్పాటు చేసి భీమా సదుపాయం కల్పించాలని, తెలంగాణలో ఇచ్చినట్లుగా గీత కార్మికులకు రక్షణ కిట్లను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సోయం లచ్చ, సోడి శుక్ల,ఆదివాసి సంక్షేమ పరిషత్ నుంచి సోడే మురళి, ఉమ్మాల దుర్గా రెడ్డి ,శీలం కృష్ణ, గుండి లక్ష్మయ్య తుర్రం రామకృష్ణ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ నుంచి పూసం శ్రీను గ్రామస్తుల నుండి పెనుబల్లి వెంకటేష్, పెనుబలి చలపతి, కాటిబోయిన సారయ్య, పెనుబల్లి నాగేశ్వరావు పెనుబలి గంగరాజు సొందే రామకృష్ణ, చలపతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికల్లో రకరకాల మలుపులు

విశాలాంధ్ర-సీతానగరం:మండలంలోని శనివారంనాడు జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు చాలాచోట్ల రాజ్యాంగబద్ధంగా జరగలేదని చెప్పవచ్చు రకరకాలుగా వీటిపై గ్రామాల్లో గుసగుసలాడుకోవడం గమనార్హం. అధికారులు నిర్దేశించిన సమయంకు నామినేషన్ల ప్రక్రియ సగానికి పైగా గ్రామాల్లో జరగలేదు. చాలా పోలింగ్ కేంద్రంలలో విలేకరులు పరిశీలించిన సమయంలో పోలింగు సిబ్బంది కూడా అసహనంతో ఉండడం స్పష్టంగా కనిపించింది. వారికి కనీస వసతులు కూడా ఏర్పాటు చేయలేదు. మండలంలోని 18 మైనర్, ఒక మీడియం ట్యాంకులకు సంబంధించి ఎన్నికల ప్రక్రియలో నిడగల్లు, అంటిపేట తప్పించి మిగిలిన 16 సాగునీటి సంఘాల ఎన్నికలను ఏకగ్రీవంగా అధికార తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. ఎన్నడూలేనివిధంగా అధికారులు కూడా ఎన్నికలకు ఏర్పాట్లు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించలేదని కనిపించింది.నిర్దేశించిన సమయానికి సగానికి పైగా గ్రామాల్లో సాగునీటి సంఘాలకు పోటీ చేసే అభ్యర్థులు హాజరు కాకపోవడం కనిపించింది. నిడగల్లులో మూడు సాగునీటి సంఘాలకు గాను రెండింటికి ఇరు పార్టీలు నామినేషన్లు వేసి, అధికార పార్టీకు చెందినవారు హాజరు కాకపోవడంతో ఇదిగో అదిగో అంటూ ఎన్నికల అధికారులు ఉత్కంఠ పరిస్థితిని కొనసాగించారు. చివరకు ఎన్నికలు నిర్వహించడం లేదని ప్రకటించారు. అంటిపేటలో కూడా ఇరువర్గాల మధ్య గొడవలు ఏర్పడడం, చివరకు నామినేషన్ల ప్రక్రియలో పూర్తిస్థాయిలో సభ్యులు పాల్గొనక పోవడంవలన ఎన్నికలు నిర్వహించలేదు. ఈరెండుచోట్ల అధికారులు సకాలంలో సరైన చర్యలు తీర్చుకోకపోవడం వలన ఎన్నికలు జరగలేదని స్పష్టంగా కనిపించింది. ఈ రెండు గ్రామాల్లో ఎన్నికల పోలింగ్ అధికారుల తీరుపై స్థానిక ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకులు, ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం ఈవిధంగా ఎన్నికల నిర్వహించే తీరును ఎప్పుడు చూడలేదని ఆయా గ్రామాల నాయకులు తెలిపారు. నిర్ణీత సమయానికి నామినేషన్ల ప్రక్రియ స్వీకరణ కూడా ఎందుకు వాయిదా వేసారో కూడా తమకు తెలియజేయలేదని వారు తెలిపారు.ఇదిలా ఉండగా మండలంలో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగినట్లు మండల ప్రత్యేక అధికారి కరుణాకర్, తహశీల్దార్ ఉమామహేశ్వర నాయుడు ఎంపీడీవో త్రివిక్రమరావులు తెలిపారు. మండలస్థాయి అధికారులను, సచివాలయ సిబ్బందిని, ఇరిగేషన్ అధికారులను, రెవెన్యూ సిబ్బందిని, పంచాయతీ సిబ్బందిని ఎన్నికలకు అధికారులుగాను, సిబ్బందిగా నియమించడం జరిగిందన్నారు. జిల్లా అధికారులు నిర్దేశించిన విధంగా ఎన్నికలను నిర్వహించడం మూడు చోట్ల ఎన్నికలు వాయిదా పడినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా జరిగేందుకు గ్రామాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు.

అరటి, జీడి ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో అరటి, జీడి మామిడి ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పుటకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాసెసింగ్ యూనిట్లపై సంబంధిత అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జీడి మామిడి పంట అధికంగా ఉందని తద్వారా ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పి మరింత ఆదాయం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 275 ఆర్టికల్ క్రింద ప్రతిపాదనలో కోరిన మీదట ఇప్పటికే సమర్పించడం జరిగిందని ఆయన చెప్పారు సాలూరు, సీతంపేట, గుమ్మలక్ష్మీపురం లలో జీడి ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పుటకు ప్రాథమిక నివేదిక తయారు చేయాలని అన్నారు. జీడి పంట సేకరణకు స్వయం సహాయక సంఘాలు, గిరిజన సహకార సంఘం సహకారాలను తీసుకోవడం మరింత దోహదం చేస్తుందని ఆయన సూచించారు. ఉద్యానవన శాఖ అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత యూనిట్ల లాభదాయకతను గూర్చి గ్రామాల్లో రైతులతో చర్చించాలని ఆదేశించారు. అరటి పంటతో అరటి పండ్లు మాత్రమే కాకుండా అరటి చెట్టు కాండము, ఇతర భాగాల నుండి అనేక ఉప ఉత్పత్తులు తయారు చేయవచ్చని ఆయన పేర్కొంటూ ఆయా ఉత్పత్తులకు అవసరమగు కార్యాచరణ తయారు చేయాలన్నారు. సాలూరు, జియ్యమ్మవలస, మక్కువ తదితర ప్రాంతాల్లో అరటి పంట విస్తృతంగా ఉందని, వాటిని చక్కగా సద్వినియోగం చేసుకోవడంవల్ల జిల్లాలో రైతులకు లాభదాయకతవచ్చి ఆదాయం మెరుగు కాగలదని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రావు, ప్రాజెక్టు హార్టికల్చర్ అధికారి మనీ భూషణ్, జట్టు ఆశ్రమ నిర్వాహకులు పద్మజ, ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండల పరిధిలో గల చినమేరంగి గ్రామపంచాయతీ ప్రతాప్ నగర్ కాలనీలో ఈనెల రెండవ తేదీన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన విషయం పాఠకులకు తెలిసినదే. దానిలో భాగంగా అగ్ని ప్రమాద కుటుంబ బాధితులకు తెలకల సంఘం జిల్లా అధ్యక్షులు జిటిఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రావుపల్లి చంద్రశేఖర్ లు 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ యజమాని సింహాచలంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలకలి సంఘం చినమేరంగి పెద్దలు మండల పరిషత్ కో ఆప్షన్ నెంబర్ శివప్రసాద్ బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, ఆదానితో విద్యుత్తు ఒప్పందాలు రద్దు చేయాలని,స్మార్ట్ మీటర్లు వెంటనే ఆపాలని పట్టణ సీపీఎం ఆధ్వర్యంలో పట్టణంలో నిరశన తెలిపారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వాకాడ ఇందిర పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, పాకల సన్యాసిరావు మాట్లాడుతు టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం నేడు ఆధానికి అమ్ముడు పోయి విద్యుత్తు ట్రూ అప్ చార్జీలను 16,850 కోట్లు ఆర్థికభారాలు ప్రజలపై వేసారని, ఇవిచాలవాన్నట్లు ఆదానీ స్మార్ట్ మీటర్లు ఇంటింటికీ బిగిస్తున్నారని, సంక్షేమమూ, అభివృద్ధి, సంపద సృష్టిస్తానని అధికారంలోకి వచ్చిఇప్పుడు ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీల పెంచడం సరికాదని అన్నారు. కరెంట్ బిల్లులో అదనంగా వస్తున్న సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని ఆదానీతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు ప్రక్రియ నిలిపివేయాలన్నారు. ఈకార్యక్రమంలో సభ్యులు ముట్యూరు వెంకటరమణ, హనుమంతు రాము, మహిళలు, యువత పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా ముగిసాయి. కురుపాం నూలుగెడ్డ ఆయకట్టుదారుల కమిటీ చైర్మన్‌గా బరాటం పార్థసారథి, వైస్ చైర్మన్‌గా బలరాం నాయుడు, లంకెలు చెరువు ఆయకట్టుదారుల కమిటీ చైర్మన్‌గా గౌడు తిరుపతి, వైస్ చైర్మన్‌గా పట్నాన చంద్రశేఖర్, టీసి మెంబర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్.సత్యనారాయణ ఎన్నికల ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఎన్నికైన ఆయకట్టు కమిటీ సభ్యులకు తెలుగుదేశం పార్టి నాయకులు కోలా రంజిత్ కుమార్, కర్రి శ్రీనివాస్, సువ్వాన గోవిందా, చందక రామకృష్ణ జనసేన నాయకులు వంశీ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

వైసీపీ కార్యకర్తకు బాసటగా అరకు మాజీ ఎంపీ

రూ. 10 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కొయ్యూరు : పార్టీలు అధికారంలో ఉన్నప్పుడే కార్యకర్తలను అంతగా పట్టించుకోకుండా ఉండే ఈ రోజుల్లో కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, కార్యకర్తలు లేనిది రాజకీయ నాయకులు లేరని నమ్మిన అరకు మాజీ పార్లమెంటు సభ్యురాలు జి మాధవి అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి కార్యకర్తకు తనవంతుగా ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని ఉదార భావాన్ని చాటుకున్నారు. రంపచోడవరం నియోజకవర్గం మారేడుమిల్లికి చెందిన మాజీ ఏఎంసీ డైరెక్టర్ దూడస్మిత్ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న అరకు మాజీ ఎంపీ జి.మాధవి తన భర్త నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివప్రసాద్ కు తెలియజేయడంతో శనివారం దూడస్మిత్‌ను ఆయన స్వగృహంలో పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో మందులకు అయ్యే ఖర్చులకు తన వంతుగా సహాయం అందిస్తానని దూడస్మిత్‌కు భరోసా ఇచ్చారు. దీంతో వైసిపి కార్యకర్త దూడస్మిత్ అరకు మాజీఎంపీ జి మాధవికి శివప్రసాద్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : పార్వతీపురం మండలం సాకిరెడ్డి ఆయకట్టు, బందలుప్పి నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఇందులో 6టిసిలకుగాను 5టిసి డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా అధ్యక్ష బరిలో వున్న 1వ నెంబరు టిసికు మాత్రం పోలింగ్ నిర్వహణ ఉత్కంఠభరితంగా జరిగింది. ఇందులో వైసిపి నుండి, టిడిపి నుండి అభ్యర్థులు బరిలో ఉండగా అధికారులు పోలింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో మొత్తం 144 ఓట్లు పోలవగా వైసిపి అభ్యర్థికి 50 ఓట్లు, టిడిపి అభ్యర్థి 94 ఓట్లు పోలయ్యాయి. 44 ఓట్లతో బబ్బాది సూర్యనారాయణ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం నీటి సంఘం అధ్యక్షుల ఎన్నిక నిర్వహించగా, బబ్బాది సూర్యనారాయణ టిసి మెంబర్లు ఏకగ్రీవంగా అధ్యక్షుడుని ఎన్నుకొనడం జరిగింది. ఎన్నికల అధికారి జి.హనుమంతరావు ధ్రువపత్రం అందచేసారు. ఈనీటి సంఘం గెలుపొందడంపై గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు శంకరాపు గౌరీశంకరరావు అభ్యర్థులను అభినందించారు.

జర్నలిస్టుపై దాడులకు నిరసనగా రాస్తారోకో

విశాలాంధ్ర-సాలూరు : కడప జిల్లాలో పులివెందుల నియోజక వర్గం వేములలో సాగునీటి సంఘాల ఎన్నికల కవరేజీ కోసం వెళ్లిన సాక్షి జర్నలిస్టు పై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సాలూరు విలేఖరులు శనివారం నిరసన తెలియజేశారు. జాతీయ రహదారిపై జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని, జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రజాసంఘాలతో కలసి స్థానిక తహశీల్దారు ఎన్.వి.రమణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ వాస్తవ కథనాలు ప్రసారం, ప్రచురితం చేస్తున్న మీడియా పై దాడులు హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో అనునిత్యం ఇటువంటి సంఘటనలు పునరావృతం కావడం శోచనీయమన్నారు. జర్నలిస్టు లపై దాడులు జరపడం అంటే ప్రజాస్వామ్యంపై దాడిగానే పరిగణించాలన్నారు. పాలక ప్రభుత్వాలు జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాలూరు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన వీరేష్ దేవ్

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్‌ని ఉండవల్లిలోని నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్రదేవ్ శనివారం కలిసారు. ఈసందర్భంగా కురుపాం నియోజకవర్గం, పార్వతీపురం జిల్లా విశేషాలు, అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి అలాగే అరకు పార్లమెంట్ పరిధిలోని గిరిజన సంక్షేమం, అభివృద్ధి గూర్చి చర్చించారు. కురుపాం నియోజక వర్గ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

శ్రీరామగిరిలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి యూనిట్ ఇన్చార్జి మాజీ సొసైటీ అధ్యక్షులు ఉద్యోగ చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపిలో ఉంటూ పార్టీ కోసం అనేక ఆటుపోట్లను ఎదుర్కొని అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవడం కొండంత భరోసా అని అన్నారు. కార్యకర్తలు నుండీ అనూహ్య స్పందన వచ్చిందంటూ ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోఉప సర్పంచ్ కోడిసెల దుర్గారావు నాళ్ళరవు సత్యనారయణ పెట్ట వెంకన్నబాబు గుండేపూడి కృష్ణ పెట్ట అప్పారావు బట్టి వెంకటేశ్వర్లు డివిజన్ పార్టీ కార్యాలయం ఇంచార్జి లు మధు,ప్రసాద్ నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని శనివారం 19 సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా 16 సాగునీటి సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నికలు పూర్తికాగా మిగిలిన మూడు చోట్ల ఎన్నికలు నిలిచాయి. ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షుల వివరాలిలా ఉన్నాయి. సీతానగరం, తామరకండి, కాసాపేట, బగ్గందొరవలస, బక్కుపేట, చినబోగిలి పరిధిలోగల సీతానగరం ఆయకట్టు సంఘం అధ్యక్షునిగా గతంలో పనిచేసిన తెంటు వెంకటప్పలనాయుడు అధ్యక్షునిగాను, ఉపాధ్యక్షునిగా సోమిరెడ్డి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాదెలవలస ధర్మసాగరం చెరువు అధ్యక్షునిగా యాంద్రాపు ప్రసాదరావు ఉపాధ్యక్షులుగా బి.అప్పలస్వామి, జానుమల్లువలస కస్తూరిదొర చెరువు అధ్యక్షునిగా బలగ ధనంజయనాయుడు, ఉపాధ్యక్షుడి యాళ్ళ సింహాచలం, నిడగల్లు మాకినాయుడు చెరువు అధ్యక్షునిగా వెలమల శ్రీను, ఉపాధ్యక్షుడిగా పరువాడ లక్ష్మణరావు, సుమిత్రాపురం వేదులచెరువు అధ్యక్షునిగా మూడడ్ల శంకరరావు, ఉపాధ్యక్షుడిగా మహేశ్వరరావులు ఎన్నికయ్యారు. పెదంకలం పులిచెరువు అధ్యక్షునిగా చుక్కల రామనాయుడు, ఉపాధ్యక్షుడిగా సన్యాసి, కృష్ణరాయపురం వెంకటసాగరం చెరువు అధ్యక్షునిగా గుణుపూరు నర్సింగరావు, ఉపాధ్యక్షునిగా పోల బలరామునాయుడు, బూర్జ పద్మసాగరం చెరువు అధ్యక్షునిగా గునుపూరు తిరుపతి గోవిందరావు, ఉపాధ్యక్షులుగా కరి వెంకటనాయుడులు ఎన్నికయ్యారు. బూర్జ గాది చెరువు అధ్యక్షునిగా తెర్లి సూరపు నాయుడు, ఉపాధ్యక్షులుగా జి బలరాము, తుమ్మరాజు చెరువు అధ్యక్షునిగా ఈదిబిల్లి బలరాంనాయుడు, ఉపాధ్యక్షులుగా పల్లి గవరయ్య, లక్ష్మీపురం వీరభద్రుని చెరువు అధ్యక్షునిగా పువ్వల బంగారమ్మ, ఉపాధ్యక్షునిగా రాములు, పెదభోగిల వెంకటరాయుని చెరువు అధ్యక్షునిగా ఇజ్జాడ రాంబాబు, వెంకటాపురం నానమ్మ ట్యాంక్ అధ్యక్షునిగా బుడితి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షునిగా బుడితి ముకుందరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సూరంపేట సూరప్ప చెరువు అధ్యక్షునిగా గౌరీ శంకరరావు, ఉపాధ్యక్షునిగా మజ్జి భగవాన్ నాయుడు, అప్పయ్యపేట అప్పయ్య చెరువు అధ్యక్షునిగా సబ్బాన గోపాలం, ఉపాధ్యక్షుడిగా బురిడి శంకరరావు, జోగమ్మ పేట తామర చెరువు అధ్యక్షునిగా కలిపండి శ్రీరాములు, ఉపాధ్యక్షునిగా ఆర్నెపల్లి సింహాచలంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన వారందరు ఎమ్మెల్యే విజయ్ చంద్రను క్యాంప్ కార్యాలయంలో కలవగా ఆయన వారిని అభినందించారు. సాగునీటిసంఘాల బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఆయకట్టు సంఘ అధ్యక్షునిగా మాజీ జడ్పీటీసీ తెంటు వెంకట అప్పలనాయుడు

సీతానగరం : మండలంలోని అత్యంత కీలకమైన

సీతానగరం ఆనకట్ట సంఘ అధ్యక్షునిగా మాజీ జడ్పీటీసీ తెంటు వెంకట అప్పలనాయుడు, ఉపాధ్యక్షునిగా సోమిరెడ్డి రమేష్ ఆరుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తామరకండి పాఠశాలలో ఉదయంపూట జరిగిన ఎన్నికలలో తెంటు వెంకట అప్పలనాయుడు (కాసాపేట), సోమిరెడ్డి రమేష్ (తామరకండి) సాదాపు తిరుపతినాయుడు (బగ్గందొరవలస), కరి గంగమ్మ (గెడ్డలుప్పి), కొల్లి కోటేశ్వరరావు (బల్లకృష్ణాపురం), వంగపండు సింహాచలం (చినభోగిల) సభ్యులుగా ఏకగ్రీవంగా ఆయా గ్రామాలకు చెందిన నాయకులు రైతులు ఎన్నుకున్నారు. రెండోపూటజరిగిన అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలలో సభ్యులంతా తెంటు వెంకట అప్పలనాయుడును అధ్యక్షునిగా, సోమిరెడ్డి రమేష్ను ఉపాధ్యక్షునిగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో 8 పంచాయతీలకు చెందిన నాయకులు మూడడ్ల వెంకటనాయుడు, తేలు చంద్రశేఖర్, తేలు చినసత్యం మాస్టారు, తేలు తిరుపతి, మూడడ్ల రామకృష్ణ, ఆదినారాయణ, వెంకటనాయుడు, శివునాయుడు, ఎగిరెడ్డి అచ్యుతనాయుడు, ఎస్.జగన్నాథం, శంకరరావు మాస్టారు, ఎన్.వెంకయ్య, తేలు కామేశ్వరరావు, కర్రిశంకరరావు, లబ్బ శ్రీను, బల్ల శివకుమార్, చిన్నమునాయుడు, చింత తిరుపతి, పెంట ఉమా మహేశ్వర రావు, పెంట రామకృష్ణరెడ్డి సింహాచలం, గొట్టాపు అప్పారావు, బంకురు గౌరునాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారు ఎమ్మెల్యే విజయ్చంద్రకు, మండల టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. వారి ఆదేశాల మేరకు సూచనలమేరకు సీతానగరం ఆనకట్ట పరిధిలో అన్ని గ్రామాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామన్నారు. సీతానగరం ఆనకట్ట సంగం అధ్యక్షునిగా ఎన్నికైన వెంకట అప్పలనాయుడును టిడిపి, బిజెపి, జనసేన మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి అభినందనలు తెలిపారు.

వెంకటరాయుడి చెరువు సాగునీటి సంఘ అధ్యక్షునిగా ఇజ్జాడ రాంబాబు

మండలంలోని పెదభోగిల గ్రామంకు చెందిన వెంకటరాయుడి చెరువు సాగునీటి సంఘ అధ్యక్షునిగా ఇజ్జాడ రాంబాబు, ఉపాధ్యక్షునిగా శిరిషాల కాంతమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారంనాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికలు నిర్వహించారు. సభ్యులుగా కొల్ల మజిలి, ఇజ్జాడ బుచ్చినాయుడు, గవరరామారావు, కండి అప్పారావులను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో పెద్దలు సాల హరిగోపాలరావు, తేరేజమ్మ, అరవింద కుమార్, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసరావు, సిరిసాల శ్యాం చింతాడ సత్యం, కొల్ల అప్పల నాయుడు, బుచ్చినాయుడు, కొల్ల శ్రీనివాసరావు, మీసాల వెంకటరమణ ,కండి అప్పారావు మాస్టర్ ఇజ్జడా లక్ష్మణరావు, శివరాం గేదెల కృష్ణ, గవర రామారావు ,సత్యవతి పెదకాపు భారతి తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన వారు ఎమ్మెల్యే విజయ్చంద్రకు, మండల, పంచాయతీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అప్పయ్యపేట అప్పయ్య చెరువు ఆనకట్ట అధ్యక్షునిగా సబ్బాన గోపాల్

సబ్బాన గోపాల్ : మండలంలోని అప్పయ్యపేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలలో అప్పయ్యపేట అప్పయ్య చెరువు ఆనకట్ట సంఘం అధ్యక్షునిగా సబ్బాన గోపాల నాయుడు, వైస్ ప్రెసిడెంట్ గా బురిడి శంకర్రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితోపాటు సభ్యులుగా చిటికెల గోపాలం, సబ్బాన సింహాచలం, అమరాపు నారాయణ, చొంగలఅమ్మడమ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు సబ్బాన శ్రీనివాసరావు, చింతాడ సత్యం, సబ్బాన గౌరినాయుడు, మంత్రబుద్ధి సత్యనారాయణ, గోర్జి శంకర్రావు, పలగర రాజు, ముప్పాల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికైనవారు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు, మండల, గ్రామస్థాయి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

తామర చెరువు సంఘ అధ్యక్షునిగా కలిపిండి శ్రీరాములునాయుడు

మండలంలోని జోగంపేట తామరచెరువు అధ్యక్షునిగా కలపిండి శ్రీరాములునాయుడు (ఇప్పలవలస) ఉపాధ్యక్షునిగా ఆర్నపల్లి సింహాచలం (జోగంపేట)లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నాడు మండలంలోని జోగంపేట పాఠశాలలో సాగునీటి సంఘాలు ఎన్నికలు జరిగాయి ఈ ఎన్నికలలో శ్రీరాములనాయుడు సింహాచలంతో పాటు మరిపి గణపతిరావు(గుచ్చిమి), మడక కృష్ణమూర్తి (ఇప్పలవలస), ఎస్ సుబ్బలక్ష్మి (జోగమ్మ పేట) మద్రాపుసింహాచలం (జోగమ్మపేట) సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం రెండోపూట ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపి నాయకులు గుచ్చిమి, ఇప్పలవలస, జోగంపేట నాయకులు బూరాడ చిరంజీవి, ఉడమల సూర్యనారాయణ, బొమ్మినాయిని లక్ష్మణరావు, సంజీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగరం చెరువు అధ్యక్షునిగా యాంద్రాపు ప్రసాదరావు

మండలంలోని గాదెలవలస ధర్మ సాగరం చెరువుఅధ్యక్షునిగా యాంద్రాపు ప్రసాదరావు (గాదెలవలస), వైస్ ప్రెసిడెంట్గా బోను అప్పలస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మండలంలోని గాదెలవలస జిల్లా పరిషత్ పాఠశాలలో సాగునీటి సంఘాలు ఎన్నికలు జరిగాయి. ఈఎన్నికలలో ప్రసాదరావు, అప్పలస్వామితో పాటు రుత్తల నారాయణమ్మ,వెంకటరమణ, కోటేశ్వరరావు, రామారావులు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న అనంతరం రెండోపూట ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు, మెంబర్లు ఎంఎల్ఏ విజయ్చంద్రకు, మండల టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సుమిత్రపురం వేదులట్యాంక్ అధ్యక్షునిగా మూడడ్ల శంకరరావు

మండలంలోని సుమిత్రపురం వేదులట్యాంక్ అధ్యక్షునిగా ఎన్నికైన మూడడ్ల శంకరరావు, ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వీరపిండి మహేశ్వరరావులను, సభ్యులను తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు వేణుగోపాల్ నాయుడు ఎమ్మెల్యే విజయ్ చంద్ర వద్దకు తీసుకొనివెళ్ళగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. మండలంలో ఎన్నికలను చక్కగా నిర్వ హించిన పార్టీ నాయకులను కూడా ఎమ్మెల్యే అభినందించారు.

సూరంపేట సూరప్ప చెరువు అధ్యక్షునిగా గౌరీశంకరరావు

మండలంలోని సూరంపేట పంచాయతీలో గల సూరప్ప చెరువు సాగునీటి సంఘం అధ్యక్షునిగా తటివర్తల గౌరీశంకర్రావు, ఉపాధ్యక్షునిగా మజ్జి భగవాన్నాయుడులను ఆరుగురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉదయం పూట జరిగిన ఎన్నికలలో గౌరీశంకర్రావు, భగవాన్నాయుడు, మడకస్వామి నాయుడు, వెంకటరమణ, అల్లు నారాయణ, బొబ్బిలి తిరుపతమ్మలు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండో పాట జరిగిన అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నికలలో సభ్యులంతా గౌరీ శంకర్రావు భగవాన్ నాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో సూరంపేట పంచాయతీ టిడిపి నాయకులు కె.ఎస్.ఆర్, పకీరునాయుడు, మద్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారాయణ, యోగేశ్వరరావు, గుప్తా, భాను ప్రకాష్, బంకురు అప్పలనాయుడు తదితరులతోపాటు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు మండల టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పదహారు సాగునీటి సంఘాలు టిడిపి కైవసం

సీతానగరం : మండలంలోని 16 సాగునీటి సంఘాలను అధికార తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుందని టిడిపి నాయకులు సాల హరి, పెంట సత్యం నాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, బుడితి శ్రీనివాసరావు, సబ్బాన శ్రీనివాసకుమార్, కె అరవింద్ కుమార్లు తెలిపారు. ఎమ్మెల్యే బోనెల విజయ్చంద్ర ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు ఆయా గ్రామాల నేతలతో మాట్లాడి ఏకగ్రీవము జరిగేలా కృషి చేసారని తెలిపారు. కొత్తగా ఎన్నికైన సాగునీటి సంఘాల అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు మెంబర్లకు వారు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సీతానగరం ఆనకట్ట సంఘం అధ్యక్షుడు వెంకటప్పల నాయుడును వారు అభినందించారు. కొత్తగా ఎన్నికైన వారంతా ఆయా గ్రామాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయ్చంద్రను క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

అరవాలమ్మ చెరువు అధ్యక్షునిగా కొమరం రామజోగి

దేవీపట్నం : దేవీపట్నం మండలంలోని 66సాగు నీటి

సంఘాలకు సుమారు 1172 ఓటర్లతో శనివారం నాడు నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ఒకటి రెండు చోట్ల రైతులు అధికారుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నా దాదాపు అన్ని చోట్ల ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. తహసీల్దార్ కె సత్యనారాయణ పర్యవేక్షణలో ఎన్నికల సిబ్బంది ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. శరభవరం పంచాయితీలో అరవాలమ్మ చెరువుకు నిర్వహించిన ఎన్నికలలో పూసం చిత్తబ్బాయి, కోలా అప్పారావు, కొమరం రామజోగి కందుకూరి రాములు అద్దాల వెంకటలక్ష్మి సభ్యులుగా జరిగిన పోటీల్లో కొమరం రామజోగి ప్రెసిడెంట్గా అద్దాల వెంకట లక్ష్మి వైస్ ప్రెసిడెంట్గా ఎన్నికయ్యారు. ఒకటి రెండు మినహా ప్రశాంతంగా జరిగాయి.

మద్రిపాదు సంఘం అధ్యక్షురాలిగా అనసూయ నిమయల్

సీతంపేట : మండలంలో శనివారం నిర్వహించిన నీటి సంఘం ఎన్నికలలో మద్రిపాదు, లోకొత్తవలస ఎన్డీఏ కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. మద్రిపాదు సంఘంకి అధ్యక్షురాలిగా అనసూయ నిమయల్, ఉపఅధ్యక్షుడిగా ఎద్దు కృష్ణప్రసాద్, లోకొత్తవలసకి అధ్యక్షుడుగా బుచ్చయ్య, ఉప అధ్యక్షుడిగా శ్రీరాములు ఎన్నుకోబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నాయకులు ఇమరక పవన్, బీసీ సెల్ రంగనాథ, ఎస్సీ సెల్ గంట సుధ, సర్పంచ్ నీలయ్య, చంద్రశేఖర్, మురళి మోహన్, భారత్ రాజు,సోను, సంధ్య, సర్వేష్, ఉమ, బిగ్ బాస్ కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

సాగునీటి సంఘం చైర్మన్గా సత్యనారాయణ

రాజవొమ్మంగి : రాజవొమ్మంగి ఎంపిడివో కార్యాలయంలో

శనివారం నీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో దూసరిపాము గ్రామ ఆదర్శ రైతు కె.సత్యనారాయణ చైర్మన్గా ఎన్నికయ్యారు, మండలంలో నీటి సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రతిచోటా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల కన్వీనర్ గొల్లపూడి పెద్దిరాజు తెలిపారు. రంపచోడవరం తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు మిరియాల శిరీషా భాస్కర్ ఆదేశాలు మేరకు రాజవొమ్మంగి వట్టిగెడ్డ రిజర్వాయర్ నీటి పారుదల సంఘం చైర్మన్గా కోసిరెడ్డి సత్యనారాయణ, వైస్ చైర్మన్గా పాపాని శివ సత్యనారాయణ, సభ్యులుగా కేదారి నూకరాజు, లంకాడి వీరబాబు, విసంశెట్టి గంగినాయుడు, తూము చిన్న హరినాథ్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియ జేశారు. అలాగే సింగంపల్లి చైర్మన్ కేలేల సత్యనారాయణ వైస్చైర్మన్ సింగిరెడ్డి సత్యనారాయణ, జడ్డంగి పాలకాలువ చైర్మన్ బారంగి సూర్యప్రకాశరావు వైస్ చైర్మన్ చిట్రా నూకరాజు, జడ్డంగి మడేరు ఆనకట్ట చైర్మన్ కాళ్లకూరి శత్యసుందరరావు వైస్చైర్మన్ ఆవాల చంద్రరావు, కొండలింగంపర్తి చైర్మన్ గడుతురి మునిలి వైస్ చైర్మన్ దూరిపల్లి వసంతకుమారి, ఉర్లాకులపాడు చైర్మన్ కోసూరి సోమరాజు వైస్ చైర్మన్ జర్తా రమణ తదితరులు విజయం సాధించారని తెలిపారు.

గంగవరం : మండలంలో 6 చోట్ల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు తహసీల్దార్ తెలిపారు. రాములు దేవపురం వెంకటపతి రాజు మైనర్ ఇరిగేషన్ ట్యాంక్కు మాత్రం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా గొట్టుముక్కల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా కె.పాదాలుదొర, ఎన్నిక కాగా మిగిలిన 5 సాగునీటి సంఘాలకు ఏకగ్రీవంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకోవటం జరిగిందన్నారు. సూరంపాలెం రిజర్వాయర్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నార్గిన రామ సంజీవరావు, ఉపాధ్యక్షుడిగా సారపు నారాయణరావు, భయ్యనపల్లి కోనేటివారి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా సింగోజి వెంకన్న, ఉపాధ్యక్షుడిగా నార్గిన వెంకటరమణ, పిడతమామిడి దొనరాయి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గద్దం రమణ, ఉపాధ్యక్షుడిగా పితాని రాజు, వేములోవ రిజర్వాయర్ సాగునీటి సంఘం అధ్యక్షుడిగా చలుమర్తి రాజారెడ్డి, మిర్తివాడ సంజీవరెడ్డి, మొల్లేరు కోనేటి వారి చెరువు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా గుత్తా శ్రీరాములు, ఉపాధ్యక్షుడిగా నున్నగొప్పుల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. నీటి సంఘాల ఎన్నికలను ను ఎప్పటికప్పుడు తహసీల్దార్ శ్రీనివాసరావు తనిఖీచేశారు. చేయడమైనది. ఎన్నికలకు తహసీల్దార్ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ జి. రాంబాబు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్,

లక్ష్మణరావు పరిశీలించారు. ఎస్సై డి.భూషణం ఎన్నికలకు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

సాగునీటి సంఘాల ఎన్నికల్లో వైసీపీ హవా

అనంతగిరి : వ్యూహాత్మకంగా వ్యవహరించిన నాయకులకు అభినందనలు తెలిపిన ఎంపీపీ శెట్టి నీలవేణి రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాల ఎన్నికలకు వైఎస్ఆర్సిపి దూరంగా ఉన్నప్ప టికీ అనంతగిరి మండలంలో మాత్రం వైసిపి హవా కొన సాగింది.

పినకోట, బీంపోలు పంచాయతీ సరియాపల్లి, గుమ్మ కోట సాగునీటి సంఘాల చైర్మన్లను వైఎస్ఆర్సిపి బలపరిచిన అభ్యర్థులు కైవసం చేసుకోగా పెదకోట మాత్రం తెలుగుదేశం ఖాతాలోకి చేరింది. పినకోట సాగునీటి సంఘానికి చైర్మన్గా వైసీపీ బలపరిచిన సలుగు కొండబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చెర్మన్గా జాకేరు మత్స్యరాజు ఎన్నికయ్యారు. గుమ్మకోట చైర్మన్గా గొండ రామకృష్ణ, వైస్ చైర్మన్గా అంటిపర్తి పెంటయ్య సరియపల్లి చెర్మన్ గా శెట్టి వెంకటరమణలు గెలుపొందారు. వైసీపి అభ్యర్థులు గెలుపొందడానికి వ్యూహాత్మకంగా వ్యవహరించిన స్థానిక సర్పంచ్లు శిరగం గణేష్(పినకోట), పాగి అప్పారావు (గుమ్మకోట), ఎంపీటీసీ సభ్యులు రంసాల వెంకటలక్ష్మి రాంబాబు(పినకోట), శిరగం అశోక్ (భీంపోలు), తవిటినాయుడు(గుమ్మకోట) వైస్సార్సీపీ పినకోట నాయకులు దుంబరి రమేష్, శిరగం కన్నతల్లి, రంసాల నూకరాజు, పాంగి దేముడు నాయుడు, కేతా వీరన్న, గుమ్మకోట నాయకులు కృష్ణ, ఎం.ఈశ్వరరావు, రామకృష్ణ, పెంటయ్య, హరికృష్ణ, భీంపోలు నాయకులు తామరపల్లి రాంబాబు, జన్ని చిన్నయ్య, అప్పలకొండలకు ఎంపీపీ శెట్టి నీలవేణి అభినందనలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వైస్సార్సీపీ అనుచరులకు నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వకుండా కుట్రలు జరిగిన అనంతగిరి మండలంలో నాలుగు సంఘాలకు ఎన్నిక జరిగితే 3చోట్ల కైవసం చేసుకోగలగడం సంతోషమని ఈ గెలుపు పార్టీపై

కార్యకర్తలకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

వై.రామవరం : వై.రామవరం మండలం లో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. దుమ్మకొండ, పిండి కొండ ఆయకట్టు నీటిసంఘాలకు సంబంధించి ఈ ఎన్నికలు జరిగాయి. టీడీపీ మద్దతుదారులు ఈ ఎన్నికల్లో విజయం సాధించినట్లు టీడీపీ అధ్యక్షుడు పల్లాల వెంకటరమణారెడ్డి తెలిపారు. దుమ్మకొండకు అధ్యక్షుడిగా పల్లాల రామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గుడ్ల భాస్కర శివప్రసాద్ ఎన్నికయ్యారు. పిండికొండకు బొరగా అబ్బాయి దొర, ఉపాధ్యక్షులుగా చదల విశ్వనాథరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలలో తహసీల్దార్ వేణుగోపాల్, ఎన్నికల అధికారి ఎంఇఓ తాతబ్బాయి మాజీ నీటి సంఘాల అధ్యక్షులు

మాధవరెడ్డి, పల్లాల అబ్బాయిరెడ్డి టీడీపీ నేతలు ముప్పా సత్యనారాయణ, కారు భద్రం పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : కురుపాం నియోజకవర్గం దుమ్మంగి పంచాయతీ బొద్దిడి గ్రామంలో నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఇందులో భాగంగా మండంగి రామకృష్ణ (ప్రెసిడెంట్), మండంగి శేషగిరి (వైస్ ప్రెసిడెంట్), కద్రక వైకుంతరావు (మెంబర్), పల్లెరిక హరినాథ్ (మెంబర్), పల్లెరిక వెంకటరావు (మెంబర్), బిడ్డిక గణపతి (మెంబర్). అదేవిధంగా, ఈ కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం జనసేన ఇంచార్జి కద్రక మల్లేశ్వరరావు, ప్రెసిడెంట్ రామక్రిష్ణ,

వైస్ ప్రెసిడెంట్ శేషగిరి,టీడీపీ కార్యకర్త యాదగిరి, జనసేన కొండగొర్రి నరేష్ ఈ నీటి సంఘం ఎన్నికలకు హాజరయ్యారు.

బెలగాం : నియోజకవర్గంలో సాగునీటి సంఘ చైర్మన్లు, మెంబర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పలువురు చైర్మన్లు మెంబర్లు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు ఇచ్చి ఎమ్మెల్యే అభినందించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆదరణ లభిస్తుందని అందుకు నీటి సంఘాల ఎన్నికల



ఏకగ్రీవాలలే నిదర్శనమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుని అభినందించుకున్నారు. ఈ సందర్భంగా శ్రేణుల్లో నూతన ఉత్సాహం సందడి నెలకొంది.

కొయ్యూరు : సాగునీటి కాలువలు అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర జిసిసి చైర్మన్ ఎస్ వి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు గొలిసింగి సత్యనారాయణ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన నీటి సంఘాల కు జరిగిన ఎన్నికలు పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో మండలంలో జరిగాయని 8 స్థానాల్లో ఏడు స్థానాలకు టిడిపి ఒక స్థానానికి జనసేన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. శరభన్నపాలెం చైర్మన్ గా పనసల చిన్నమ్మి, వైస్ చైర్మన్గా గుర్రం మల్లేశ్వరరావు, కొయ్యూరు కించే రాజు పడాల్, వైస్ చైర్మన్ గా కాపూరి చిన్నారావు, లబ్బర్తి లోత మల్లయ్య, వైస్ చైర్మన్ సాబె రాజుబాబు, ములకలపాడు వంతల రామారావు, వైస్ చైర్మన్ దలే రమేష్, రామన్నపాలెం పల్లి నూకరాజు, వైస్ చైర్మన్ చిన్ని కళ్యాణం, కించవానిపాలెం నత్తూరి కన్నయమ్మ, వైస్ చైర్మన్ పప్పుల సోములు, గంగవరం గొల్లపల్లి చిన్న రావు వైస్ చైర్మన్ సాగిన వెంకటరావు, గుడ్లపల్లి నవరంగి వెంకటరావు, వైస్ చైర్మన్ పోత్తూరు దేముడు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ నీటి కాలువలకు ఆయుకట్లకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టనుందని అని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో ఎటువంటి నిధులు విడుదల చేయకపోవడంతో రైతులు నీటి కాలువల ద్వారా నీటిని తెచ్చుకునేందుకు అనేక ఇబ్బందులకు గురయ్యారని నీటితో ఆ సమస్య పూర్తిగా తొలగిపోనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా నీటి సంఘాలు ఎన్నికల్లో ఏకగ్రీవం కావడమే వైఎస్ఆర్సిపి పార్టీ పతనానికి నాంది అని ఆయన ఈ సందర్భంగా జోష్యం చెప్పారు.

జియమ్మవలస : నీటి సంఘం అధ్యక్షులుగా గెలిచిన ప్రతీ

ఒక్కరూ భాధ్యతతో పనిచేయాలని కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి, మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ఆదేశించారు. శనివారం ఒట్టిగెడ్డ ప్రాజెక్ట్ పరిధిలో గెలిచిన నీటిసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులతో వారు మాట్లాడారు. జియ్యమ్మవలస నీటి సంఘ అధ్యక్షులు డి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దత్తి కోటీశ్వరరావు, శిఖబడి అధ్యక్షులు దాసరి వాసుదేవరావు, డి.సత్యంనాయుడు, గెడ్డతిరువాడ అధ్యక్షులు బి.జగన్నాథంనాయుడు, జి. లక్ష్మణనాయుడు, తుంబలి వి.రమణనాయుడు, డి.పార్వతమ్మ చినమేరంగి ఎం. ప్రసాద్, బి. జనార్దనలు గెలుపొందారు అదేవిధంగా కుదమకు ఏగిరెడ్డి లక్ష్మంనాయుడు(మోహన్) ఎం. గజంనాయుడు పరజపాడుకు మూడడ్ల సత్యంనాయుడు ఎస్. గోవిందనాయుడు, గవరంపేటకు దత్తి వెంకటనాయుడు, రౌతు అప్పల నాయుడులు ఎన్నికయ్యారు. అలాగే నాగావళి మేజర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ పరిధిలో పెదబుడ్డిడి రౌతు శశిభూషణరావు, ముదిలి సత్యనారాయణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

సీలేరు : జీకేవీధి మండలం దారకొండ, గుమ్మిరేవుల

పంచాయతీ చెక్కలమదిలో జరిగిన నీటి సంఘము ఎన్నికలు కూటమి బలపరిచిన వారు కైవసం చేసుకున్నారు. చెక్కలమది అధ్యక్షులుగా గొర్లె బర్సయ్య, ఉప అధ్యక్షులు గొర్లె రామయ్య, గుమ్మిరేవుల పంచాయతీ అధ్యక్షులు ముర్ల నీలాంద్రం, ఉప అధ్యక్షులు ముర్ల గోపాలకృష్ణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముక్కాలి రమేష్, మండల అధ్యక్షులు పోతురాజు గోవిందారాజు, శోభ జగన్, పాండు రాజు, కొండలరావు, మండల ప్రధాన కార్యదర్శి, పోతురాజు కృష్ణారావు, బైశెట్టి సుందర్ రావు, శెట్టి వెంకటేష్, పోతురాజు కృష్ణ, మాడి రామన్న, నడిగొట్ల భూషణం, గొల్లోరి బొందు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మమానుగెడ్డ చైర్మన్గా గుదారి వెంకటరావు

కురుపాం : మండలంలోని మొండెం ఖల్ పంచాయతీ నిమ్మమానుగెడ్డ ఆయకట్టుదారుల కమిటీ చైర్మన్గా గుదారి వెంకటరావు, వైస్ చైర్మన్గా గౌదు నవీన్ ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి నాగేశ్వరరావు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

వైఎంసీఏ, కృపా గాస్పెల్ చర్చ్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-ఎటపాక : చింతూరు డివిజన్ మాన్య ఏజెన్సీ మండలాలు పరిధిలోని గ్రామాలు చింతలపాడు , మధుమడుగు ఎర్రగలువ పాలమడుగు, జల్లివాగు , కుసుమనపల్లి , కృష్ణవరం, తణుకు , సువార్త టీం వై ఎమ్ సి ఎ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. వై.ఎమ్ సి ఎ సెక్రటరీ ఎస్ .వెంకటేశ్వర్లు, టి రాజసింగ్ ట్రెజరీ కె సుబ్బారావు , ఎస్ మునలయ్య , కె. శేఖర్ , ఫాస్టర్ నాగేశ్వరరావు , అలాగే సువార్త టీం యూత్ కృపా గాస్పెల్ చర్చ్ సంఘ సభ్యులు ,యూత్ చింతూరు డివిజన్ చైర్మన్ పాస్టర్ ఉయిక పీటర్ సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : మండల కేంద్రంలో స్థానిక ఎస్ఎఫ్ఐ మండల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అధ్యక్షుడు శ్రీను ఆధ్వర్యంలో శనివారం నూతన మండల కార్యవర్గం ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షుడిగా దిలీప్, కార్యదర్శిగా బాలమ్మను, జాయింట్ సెక్రటరీగా మంజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ప్రశాంతి, జయంతి, అంజలి, జ్యోతి, అమృత, వసంతకుమారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కార్తీక్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గం విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు దూసుకుపోవాలని సూచించారు. అల్లూరి జిల్లాలో సుమారుగా 18 మంది విద్యార్థులు విద్యార్థులని మృతి చెందిన అధికారులు విచారణ చేపట్టడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. అన్ని ఆశ్రమ పాఠశాలలో గతంలో మాదిరిగా హెల్త్ వాలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీను, జిల్లా కమిటీ సభ్యుడు గణేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు
- ఈనెల 25న పదివేల మందితో భారతీయ జనతా పార్టీలోకి రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు చేరిక

విశాలాంధ్ర-దేవీపట్నం : గోకవరం గ్రామంలోని స్థానిక తంటికొండ రోడ్డులో సీఎండీ కేఎస్ పీవీ లే అవుట్ లో ఈ నెల 25వ తేదీన నిర్వహించే భారీ బహిరంగ సభకు, ప్రతి ఒక్కరు తరలిరావాలని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం రాత్రి సీఎండీ కేఎస్ పీవీ కార్యాలయ వద్ద గోకవరం మండల ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన భారీ బహిరంగసభ నిర్వహించి, పదివేల మందితో భారతీయ జనతా పార్టీలో చెరుతున్నానని వెల్లడించారు. తనకు మానవత్వమే ముఖ్యమని కుల మతాలకతీతంగా కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ఉచితంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్న తమ్ముల్లా కలిసి ఉంటున్న మన భారతీయులను, కుల మతాల పేరుతో ముక్కల ముక్కలుగా చేసి విదేశీ శక్తులు కొంతమంది స్వార్థపరులు మనల్ని విడదీయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. మన హిందువులకు భారతదేశం ఒకటే ఉందన్నారు. అటువంటి భారతదేశాన్ని రక్షణ కవచంగా ఉండి మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కాపాడుతున్నారని, ఆయన లక్షణాలు నచ్చి, మనందరికీ క్షేమం కోసం, ప్రజలు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో బిజేపి పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. బిజేపి పార్టీ అంటే హిందువుల పార్టీ మాత్రమేనని చాలామంది పొరపడుతున్నారన్నారు. క్రిస్టియన్, ముస్లిం, హిందువులందరిని ఒకే సమాన భావనతో చూస్తూ, దేశ అభివృద్ధి కోసం సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. బంగ్లాదేశ్లో హిందువులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు చేస్తూ హిందువులను నాశనం చేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితులు మనకు రాకుండా ఉండాలంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, భారతీయ జనతా పార్టీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు. ఎవరైనా సరే మీ వద్దకు వచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, శిథిల వ్యవస్థలో ఉన్న ఆలయాలు అభివృద్ధి చేయటం ఎవరైనా చేశారని ప్రశ్నించారు. రామసేన సంస్థను ఏర్పాటు చేసి, తాను సొంత డబ్బులు ఖర్చు చేసి వందలాది ఆలయాల అభివృద్ధికి, చేశానన్నారు. విద్య, వైద్య ఆర్థికపరంగా నావద్దకు వచ్చినవారికి లేదనకుండా ఎంతోమందికి సాయం చేశానన్నారు. మన దేశ భవిష్యత్తు కోసం, ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో బిజెపి పార్టీలో చేరుతున్నానని, బహిరంగ సభకు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోకవరం గ్రామ పెద్ద దాసరి తమన్నా దొర, రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ, కట్టా కళ్యాణ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, గోకవరం మండల కన్వీనర్ సత్తి వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలు పరిష్కరించుకోండి

తెలుగుదేశం పార్టీ చింతూరు మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి

విశాలాంధ్ర-చింతూరు : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన రెవెన్యూ సదస్సుల యందు భూ సమస్యల పరిష్కరించుకోవాలని చింతూరు మండల తెలుగు దేశం అధ్యక్షులు ఇల్లా చిన్నా రెడ్డి తెలియజేశారు. చింతూరు మండలంలోని ఉన్న15 పంచాయతీలలో రెవిన్యూ సదస్సులు ఈనెల 13 నుంచి 30వ తారీకు వరకు జరుగుతాయని ప్రభుత్వ పట్టా భూములకు సంబంధించిన అనేక సమస్యలు మండలంలో ఉన్నాయని ప్రజలంతా ఈ సదస్సుల ద్వారా తమ సమస్యలు పరిష్కరించు కోవాలని తెలియజేశారు. సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం మండల అధికారులను ప్రజల వద్దకే ఈ కార్యక్రమం ద్వారా తీసుకొస్తుందని ఇది మంచి ప్రభుత్వం అని తెలియజేయటానికి ఇది ప్రజల ప్రభుత్వం అని వేరే చెప్పనవసరం లేదని తెలియజేశారు. మునుపెన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజల యొక్క అభివృద్ధికై నిరంతరం పాటుపడుతున్నారని తెలియజేశారు గడిచిన ఆరు నెలల పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని ముందు వచ్చే ఐదు సంవత్సరాలలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొట్టమొదటి స్థానంలో అభివృద్ధి పథంలో ఉంటుందని తెలియజేశారు. ఈ రెవిన్యూ సదస్సుల కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు సమస్యల పరిష్కార దిశగా మండల ప్రజలకు తెలియజేసి వారి యొక్క భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మండల కూటమి నాయకులందరికీ ఇల్లా చిన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు.

లోక్ అదాలత్‌లో 492 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-బెలగాం : జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ అధ్యక్షులు ఎస్. దామోదరరావు అన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జిల్లా జడ్జి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో ఎక్సైజ్ శాఖ 57, చెక్ బౌన్స్ 2, ఐపిసి 57, సమ్మరి ట్రయిల్స్ 342, ప్రీలిటిగేషన్ 5, మోటారు ప్రమాద పరిహారం 8, సివిల్ 18, క్రిమినల్ 3 మొత్తం 492 కేసులను జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయడం జరిగిందని రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. లోక్ అదాలత్‌తో ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలను వేగవంతం చేయడం, సామరస్యపూర్వక పరిష్కారాలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకున్నామని జడ్జి చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండి, సమర్థవంతమైన న్యాయాన్ని అందించాలనే లక్ష్యంతో లోక్ అదాలత్ పనిచేస్తుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్‌లో ఉన్న వివాహ, ఆస్తి వివాదాలు, మోటారు ప్రమాద క్లెయిమ్‌లు, భూసేకరణ పరిహారం, సర్వీస్ లేబర్‌కు సంబంధించిన కేసులతో సహా సెటిల్‌మెంట్ అంశాలను కలిగి ఉన్న కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు వీలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఎంతో దూరం నుండి కక్షిదారులు కోర్టులకు వస్తున్నారని, లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారంవల్ల వారికి మానసిక వత్తిడి తగ్గడమే కాకుండా, ఖర్చులు కూడా తగ్గుతాయని అన్నారు. ఇలాంటి లోక్ అదాలత్ కార్యక్రమాలను ప్రతీ కక్షిదారుడు సద్వినియోగం చేసుకుని పెండింగ్‌లో ఉన్న కేసుల నుండి విముక్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సీనియర్ లాయరు గంటా అబ్బాయి కుటుంబ ఆస్తుల తగాదాను రాజీ చేసామని లాయరు టి.జోగారావు తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె.సౌమ్య జాస్మిన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు ఎం.వెంకటరమణ, ఎస్. క్రిష్ణ, కోట బాపూజీ, జి. లక్ష్మణరావు, ఆర్. గంగరాజు అధిక సంఖ్యలో కక్షిదారులు పాల్గొన్నారు.

దివికేగిన గిరిజనుల కరాటే ఆణిముత్యం జగన్ మాస్టర్

సామాజిక సేవకుడు 'అర్జున్ రెడ్డి'

విశాలాంధ్ర-కొయ్యూరు : గిరిజన ప్రాంత ప్రజల కరాటే ఆణిముత్యం కరాటే ఇన్స్ట్రక్టర్ బాపూరి పాండురాజు గురువైన కరాటే మాస్టర్ జగన్ మరణం అల్లూరి జిల్లా కే తీరని లోటు ని సామాజిక సేవకుడు అర్జున్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక విలేకరులతో అర్జున్‌రెడ్డి మాట్లాడుతూ కరాటే మాస్టర్ జగన్ గిరిజన ప్రాంతంలో వందలాదిమంది యువతీ యువకులకు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ ఇచ్చి ఆత్మవిశ్వాసాన్ని ధైర్యాన్ని నింపి గిరిజన యువతకు కరాటే ఆణిముత్యంగా పేరు పొందాలని అర్జున్ రెడ్డి అన్నారు. మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎన్నో విధాలుగా మేలు చేకూరేలా ఆయన కృషి చేశారన్నారు. మార్షల్ ఆర్ట్ మానవునిలో శరీరక మానసిక రుగ్మతలను పారద్రోలి వ్యక్తిగత వికాసానికి దోహదపడేలా కరాటే మాస్టర్ జగన్ ఈ ప్రాంతంలో కృషి చేశారని తెలిపారు. మన్య ప్రాంతంలో వందలాదిమంది యువతకు మార్షల్ ఆర్ట్స్‌ని తీర్చిదిద్దారన్నారు. కరాటే మాస్టర్ జగన్ వద్ద మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుని గిరిజన ప్రాంతంలో యువత అనేక రంగాల్లో రాణిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరెంట్ మాస్టర్ జగన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు అర్జున్‌రెడ్డి తెలిపారు.

గిరి ప్రదక్షిణను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామంలో ఎమ్మెల్యే విజయ్ చంద్ర జై శ్రీరామ్ అంటూ గిరి ప్రదక్షిణను ప్రారంభించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత ఉత్సాహం సొంతం అవుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామ జయ రామ జయజయ రామ అంటూ గిరి ప్రదక్షిణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాపుశీల ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు టీడిపి నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను ముమ్మరంగా శనివారం చేపట్టారు. గంజాయి రహితంగా రాష్ట్రంగా చేయాలన్న ఆలోచనతో గంజాయి పండించే, రవాణాచేసే, వారిపై ఉక్కుపాదం మోపింది. ఈమేరకు అమిత్ బర్దర్, ఏఎస్పి మనోజ్‌కుమార్ మీనా ఆదేశాలమేరకు ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఈతనిఖీలలో తమ పోలీస్ సిబ్బందితోపాటు, సిఆర్పిఎఫ్ పాల్గొంటున్నట్లు తెలిపారు.

సమన్వయంతో కేసులు పరిష్కరించుకోండి

విశాలాంధ్ర-పాలకొండ : సమన్వయంతో కేసులు పరిష్కరించుకోవాలని అందుకు జాతీయ లోక్ అదాలత్ దోహదపడుతుందని న్యాయ సేవా సంస్థ చైర్మన్ తెలిపారు శనివారం పాలకొండ మెజిస్ట్రేట్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు 109 కేసులు పరిష్కరించడం అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి లోక్ ఆదాలత్ మెంబర్ జి సత్యం నాయుడు,వెంకటేష్ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దిగి రావాలి

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యకులు అమరనాథ్

విశాలాంధ్ర-బెలగాం : ప్రభుత్వం దిగివచ్చి గిరిజన గురుకుల ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిస్కారం చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఉమ్మడి విజయనగరం జిల్లా అధ్యకులు మువ్వల అమరనాథ్ డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం జరిగిన ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సామూహిక నిరాహార దీక్షల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ తీసుకుంటున్న చర్యలు గిరిజన విద్యారంగాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్లే విదంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేసారు. గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులను గిరిజన గురుకులాలకు ఎలా డెప్యూటేషన్ వేస్తారని ప్రశ్నించారు. ఈచర్య మూలంగా అటు గురుకులాల్లో ఇటు ఆశ్రమాల్లో గిరిజన విద్యార్థులకు చదువులు లేనిపరిస్థితి వచ్చిందన్నారు. ఇటువంటి అనాలోచిత, అశాస్త్రీయ ఆలోచనలు మానుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు రంజిత్‌కుమార్, గణపతి, భగవాన్, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, వెంకట్, రాజేష్, రమేష్, కామేష్, మురళి, లక్ష్మి, జ్యోతి, కవిత, దీప, షర్మిల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం

విశాలాంధ్ర-చింతూరు : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు ముల్లి శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బొగ్గు ద్వారా, నీటి ద్వార విద్యుత్ ఉత్పత్తి పైనే ఆధారపడకుండా సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి పెంచడంతో పాటు ఇంధన వాడకంలో పొదుపును పాటించాలి అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ముల్లి.శేఖర్ మాట్లాడుతూ జాతీయ ఇంధన పరిరక్షణలో ప్రపంచ దేశాలలో చైనా మొదటి స్థానంలో ఉంది.మన దేశం లో జనాభా పెరుగుదలతో పాటు ఇంధన వనరులు పెరుగుదల రేటు పెరగదు కనుక ఇంధన వనరుల పరిరక్షణ అందరి బాధ్యత అని విద్యుత్ ఉత్పత్తిని బట్టి పొదుపుగా ఉపయోగించకోవాలని తెలిపారు.రసాయన శాస్త్రం అధ్యాపకురాలు కె.శకుంతల మాట్లాడుతూ భావితరాల కోసం ఇంధన వనరులను పరిరక్షించుకోవడం అందరి బాధ్యత అన్నారు.కంప్యూటర్ అధ్యాపకుడు యన్. రమేష్ మాట్లాడుతూ సహజవనరుల పరిరక్షణకు అందరు కృషి చేయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.సి.హెస్. నాగేశ్వరరావు, డాక్టర్ వై.పద్మ, జి.హరతి, కె.శ్రీలక్ష్మి, కె.శ్రీదేవి జి.సాయికుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం : ఇంధన పొదుపు అలవాటుగా మారాలని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక అన్నారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14నుండి 20వరకు జరగనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జాయింట్ కలెక్టర్ జండాను ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపు అలవాటుగా మార్చుకోవాలని తద్వారా విద్యుత్తు పొదుపు కావడమే కాకుండా అవసరాలకు సరిపడా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. వృధాను అరికట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఇంధనం పొదుపు పై అవగాహన తప్పనిసరి అన్నారు. సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడి బల్బులను వాడుదామని తద్వారా 60 శాతంకు పైగా విద్యుత్ ఆదా చేద్దామని పిలుపునిచ్చారు. ఇంధనాన్ని ఆదా చేస్తే భావితరాలకు భరోసాను ఇవ్వగలమని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. సమష్టి కృషితోనే ఇది సాధ్యమని ఆమె చెప్పారు. ఇంటిపై సోలార్ పలకల ఏర్పాటుతో ఎవరికి వారే విద్యుత్ తయారు చేసుకొని తద్వారా ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిది ఆమె పేర్కొన్నారు. ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేయటం వల్ల రెండు యూనిట్లు ఉత్పత్తి భారం తగ్గుతుందన్నారు. ప్రతి ఒక్కరూ అవసరం లేని సమయంలో స్విచ్ ఆఫ్ చేయాలన్నారు. ఇంధనం పొదుపు వలన భవిష్యత్తు అభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కే.చలపతిరావు మాట్లాడుతూ ఇంధన పొదుపుపై జిల్లా వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహిఇస్తామని, స్వయం సహాయక మహిళ బృందాలకు ముగ్గుల పోటీలు, ఇంధన సంరక్షణ పద్ధతులు, స్టార్ రేటెడ్ గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పించుట జరుగుతుందన్నారు. "విద్యుత్ పొదుపు ఆవశ్యకత మరియు నూతన సాంకేతిక విజ్ఞానము" అనే అంశముపై నిష్ణాతులతో ఎం.ఆర్.నగరం పాలిటెక్నిక్ కళాశాల లో వర్క్ షాపులు నిర్వహిస్తామన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి వినియోగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. విద్యుత్ పొదుపుపై అవగాహనకు గ్రామీణ ప్రాంతాలలో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించే పోటీలలో విజేతలకు 20వ తేదీన బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వహక ఇంజనీరు వేణుగోపాల నాయుడు, ఇతర సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సీతానగరం: విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా శనివారం మండల కేంద్రంలో, పెదభోగిల పంచాయతీ కేంద్రంలో, బుడ్డిపేటలో, రామవరం, రెడ్డివాని వలస, బగ్గందొర వలస గ్రామంలో విద్యుత్ బిల్లులు దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం నాయకులు గవర వెంకట రమణ,రెడ్డి లక్షుంనాయుడు,

ఆర్. ఈశ్వరరావు పి.చిన్నారావు, బొత్స శ్రీను, అచ్యుతరావు, త్రినాధ, సీతంనాయుడు తదితరులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు.

మన్యంలో ఆదివాసీలకు అధిక విద్యుత్ బిల్లులు దహనం చేసిన సిపిఎం పార్టీ నాయకులు

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలో ఆదివాసీలకు అధిక

విద్యుత్ బిల్లులు విద్యుత్ శాఖ వారు సర్ చార్జీల పేరుతో అధిక విద్యుత్ బిల్లులు ఇవ్వటంతో మన్యంలో ఆదివాసీలు బిల్లులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని స్మార్ట్ మీటర్ల పేరుతో ఈ మధ్యకాలంలో విద్యుత్ శాఖ వారు కొంతమందికి మీటర్ల బిగించి భయాందోళనలకు గురి చేస్తున్నారని ఈ సందర్భంలో రాష్ట్ర సీపీఎం పార్టీ పిలుపు మేరకు పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం పి. వి. ఈత మానుగూడ శాఖ మరియు కోసంగి, గుమ్మడ శాఖల పరిధిలో విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న సీపీఎం నాయకులు పి.వీరన్న, పి.తోటన్న, సంజీవరావు, గంగారావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బిల్లు మూరెడు... అదనపు చార్జీలు బారెడు!

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ట్రూ అప్ ఛార్జీల పేరిట వినియోగదారులపై భారాలు వేశారు.డిసెంబర్ నుంచి పెంచిన విద్యుత్ ఛార్జీల దాటికి, సామాన్యులు, గృహ వినియోగదారులతో పాటు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు విలవిలలాడిపోతున్నారు.కార్పెంటర్, వెల్డింగ్, నెట్ సెంటర్, పండ్ల రసాల షాపులతో విద్యుత్తుతో సంబంధం ఉన్న ఇతర వ్యాపారాలు చేసుకుంటున్న చిరు వ్యాపారులు ఈనెల బిల్లు చూసి లబోదిబోమంటున్నారు. వినియోగ దారులు వినియోగించిన విద్యుత్ బిల్లు కంటే అదనపు చార్జీలు అధికంగా వస్తున్నాయని వాపోతున్నారు. జిల్లాలో గృహ అవసర వినియోగదారులతో పాటు వాణిజ్య ఇతర కేటగిరీయాలకు చెందిన 2,65,876 సర్వీసు కనెక్షన్లు ఉన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈనెలలో ఎపిపిపిపిసిఎ ఛార్జీలు రూపంలో రూ.120 కోట్లు అదనపు భారం వినియోగదారులపై పడింది. కాకుండా వచ్చే నెలలో మరో రూ. 9వేల కోట్లు ట్రూ అఫ్ ఛార్జీల భారాన్ని కూడా వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం వేసేందుకు రంగం సిద్ధం చేసింది. పెరుగుతున్న విద్యుత్ బిల్లులతో పాటు మరో వైపు విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు గ్రామాల్లో పర్యటించి అదనపు విద్యుత్ లోడ్లు పేరిట అపరాధ రుసుం భారీగా విదించడంతో ప్రభుత్వం తీరుపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుంది. మరోవైపు వైసిపి ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో ట్రూఅప్, ఎపిపిపిపిపిసిఎ వంటి రూపాల్లో విధించిన బిల్లుల భారం ఇప్పటికీ కొనసాగుతోంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునరా ఆలోచన చేసి విద్యుత్ బిల్లుపై సర్దుబాటు చార్జీలను వెనక్కి తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

చింతూరు : విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల సందర్భంగా చింతూరు లో విద్యుత్ శాఖ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. 33కెవి సబ్‌స్టేషన్ నుండి చింతూరు మెయిన్ సెంటర్ రాజీవ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. 3 స్టార్ కంటే ఎక్కువ గృహోప కరణాలు ఇంట్లో వాడి ఇందన పొదుపు చెయాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ సుధీర్‌బాబు, ఏఈ శ్రీనివాస్, జెఈలు పరుశురాం, సతీష్, రాజకపూర్, యల్.ఐ, గణేష్, శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం రూరల్ : పార్వతీపురం మండలం అడ్డాపుశీల పంచాయతీ బంటువానివలస గ్రామంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, స్మార్టు మీటర్లు వెంటనే ఆపాలని సిపిఎం మండల కార్యదర్శి బంటు దాసు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బంటు దాసు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రెడ్డి. వేణు మాట్లాడుతూ టిడిపి నాయకత్వంలో మాటమి ప్రభుత్వం నేడు ఆదానీకి అమ్ముడు పోయి విద్యుత్ ట్రూ అప్ చార్జీలు సుమారు రూ.1700 కోట్ల ఆర్థిక భారాన్ని ప్రజలపై వేసారని, ఇవి చాలవన్నట్లు స్మార్ట్ మీటర్లు ఇంటింటికి బిగిస్తున్నారని, ఈ విధానం రద్దు చేయాలని, సంక్షేమమూ, అభివృద్ధి, సంపద, సృష్టిస్తానని అధికారంలోకి వచ్చి ఇప్పుడు ట్రూ అప్ చార్జీలు పెంచడం సరికాదని అన్నారు. కరెంటు బిల్లులో అదనంగా వస్తున్న సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, ఆదానీతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలను రద్దు చేయాలని, స్మార్టు మీటర్ల ప్రక్రియ నిలిపివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి మరిశర్ల సింహాచలం, ఎ.కూర్మయ్య, గుంట్రెడ్డి ఉమమ్మ, కె.నాగమణి, మహిళలు, యువత ప్రజలు పాల్గొన్నారు.

నవజాత శిశువు ప్రాణాలు కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బంది

విశాలాంధ్ర-సీతంపేట : మండలం నవజాత శిశువుల ప్రాణ రక్షణలో 108 అంబులెన్స్ ఆపద్బాంధవుగా నిలుస్తోంది. అత్యవసర వేల అపర సంజీవనిలా ప్రత్యక్షమవుతోంది. అనారోగ్యంతో ఉన్న పసికందును ఆగమేఘాలపై ఆసుపత్రికి చేరుస్తోంది. ప్రాణాపాయం నుంచి తప్పించి తల్లితండ్రులకు ఆనందాన్ని పంచుతోంది. సకల వైద్య సౌకర్యాలతో దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టిన నవజాత శిశు అంబులెన్స్ సేవలు సత్ఫలితాన్ని ఇస్తున్నాయి. చిన్నారుల మరణాల కట్టడిలో కీలక భూమిక పోషిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే సీతంపేట మండలం తోట గూడ గ్రామానికి చెందిన సవర శారద రెండో కాన్పు నిమిత్తం సీతంపేట ప్రభుత్వాసుపత్రిలో చేరినది. ఈరోజు తెల్లవారుజాము నుండి నొప్పులు ఆగి వస్తూ ఉండడంతో 10 గంటల సమయంలో పండంటి బాబుకు జన్మను ఇచ్చింది. అయితే ఆ నవజాత శిశువు ఉమ్మనీరు తాగడం వలన పుట్టిన వెంటనే ఏడవలేదు. ఎటువంటి కదలికలు కూడా లేవు.. ఆ సమయంలో చిన్నపిల్లలు వైద్యనిపుణులు డాక్టర్ సుభాష్ అలాగే డాక్టర్ మనోజ్ కుమార్, కలసి బేబీకు ఇన్క్యుబేట్ చేసి శ్రీకాకుళం రిమ్స్‌కు రిఫర్ చేశారు. ఆ సమయంలో అక్కడే ఉన్న పాలకొండ నవజాత శిశు అంబులెన్సు సిబ్బంది ఈఎంటి జి.గణపతి, పైలట్ మురళి స్పందించి బేబీను అంబులెన్సులోకి డాక్టర్ రవి సూచనలు మేరకు అత్యవసర చికిత్స ద్వారా ఆక్సిజన్ అందిస్తూ, సీతంపేట హాస్పిటల్ నుండి శ్రీకాకుళం రిమ్స్ హాస్పిటల్‌కు సకాలంలో ఆ బాబును క్షేమంగా రిమ్స్ ఆస్పత్రిలో జాయిన్ చేయడం జరిగింది. మార్గమధ్యంలో బేబీకు కదలికలు కూడా రావడంతో కుటుంబసభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం బాబు ప్రాణాపాయం నుండి బయటపడి, వెంటిలేటర్ ద్వారా చికిత్స పొందుతున్నాడు.